**Press release**

**భారత్ లోకి కిరాణాల్లో మూడింతలు పెరిగిన డిజిటల్ అనుసరణ**

**ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ వెల్లడి**

- బెస్ట్ ప్రైస్ క్యాష్ అండ్ క్యారీ సభ్యుల్లో ఇ-కామర్స్ అనుసరణ అధికమవుతోంది. 2021 జనవరి నుంచి 2021 జూన్ మధ్యలో చిన్న కిరాణాలే అధికంగా ఉన్న ఈ సభ్యుల్లో ఇది 3 రెట్లు పెరిగింది.
- కిరాణాలు తమ నిర్వహణ వ్యయాలను తగ్గించుకునేందుకు, ద్రవ్యలభ్యతను మెరుగుపరుచుకునేందుకు వీలుగా డిజిటల్ పేమెంట్ ఆన్ డెలివరీ, క్యాష్ ఆన్ డెలివరీ, ఇన్ స్టంట్ క్రెడిట్ ఆప్షన్లు ప్రవేశపెట్టబడ్డాయి.
- డెయిరీ, తాజా ఉత్పాదన విభాగాల్లో కొనుగోళ్లు చేసే బెస్ట్ ప్రైస్ సభ్యుల సంఖ్యలో 2 రెట్ల పెరుగుదల రైతుల జీవనోపాధులు అధికమయ్యేందుకు దోహదపడింది.

బెంగళూరు – జూన్ 14, 2021: భారతదేశానికి చెంది, దేశీయంగా వృద్ధి చెందిన ఫ్లిప్ కార్ట్ గ్రూప్ కు చెం దిన డిజిటల్ బి2బి మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ నేడిక్కడ కిరాణాల వృద్ధి, ఉజ్వల భవితల పట్ల తన కట్టుబాటును మరింత బలోపేతం చేసే కార్యక్రమాలను ప్రకటించింది. కిరాణాల ఇ-కామర్స్ అనుసరణ అధికమైపోయిన నేపథ్యంలో వాటి ఇన్ – యాప్ అనుభూతిని మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు రూపుదిద్దుకున్నాయి.

బెస్ట్ ప్రైస్ క్యాష్ అండ్ క్యారీ బిజినెస్ తో కలసి ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ దేశవ్యాప్తంగా 15 లక్షల మంది సభ్యు లకు తన సేవలను అందిస్తోంది. వీటిలో కిరాణా, హొరెకా (హోటల్స్, రెస్టారెంట్స్, కెఫెటేరియాలు), ఒ అండ్ ఐ (ఆఫీసులు, ఇనిస్టిట్యూషన్స్) ఉన్నాయి. 2021 జనవరి నుంచి 2021 జూన్ మధ్యలో 2 టయర్, 3 ట యర్ పట్టణాల్లోని కిరాణాలకు సంబంధించి, ఇ-కామర్స్ అనుసరణ లో బెస్ట్ ప్రైస్ క్యాష్ అండ్ క్యారీ బిజి నె స్ 3 రెట్ల వృద్ధిని చవిచూసింది. ఇ-కామర్స్ కు భారత్ సన్నద్ధమవుతున్న తీరుకు ఇది సంకేతంగా నిలి చింది.

బెస్ట్ ప్రైస్ నుంచి ఆసక్తిదాయక ధోరణులు రూపుదిద్దుకున్నాయి. ప్రతీ ముగ్గురిలో ఒక కస్టమర్ ఇప్పుడు బెస్ట్ ప్రైస్ యాప్, వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లోనే లావాదేవీలు నిర్వహిస్తున్నారు. ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ కు సంబంధించి బెస్ట్ ప్రైస్ సభ్యుల్లో సగం మంది ఇప్పుడు ఎలాంటి సహాయం లేకుండానే ఆన్ లైన్ లో లావా దేవీలు నిర్వహిస్తున్నారు.

2021 జనవరి నుంచి 2021 జూన్ మధ్యలో బెస్ట్ ప్రైస్ లో డెయిరీ, తాజా ఉత్పాదనల విభాగాల్లో సభ్యుల సంఖ్యలో 2 రెట్ల వృద్ధి చోటు చేసుకుంది. అది రైతుల జీవనోపాధుల వృద్ధికి దారి తీసింది. ప్రజల్లో చాలా మంది వర్క్ ఫ్రమ్ హో మ్ కొనసాగించడంతో ఈ కాలంలో స్టేషనరీ వస్తువులు, ఎలక్ట్రానిక్ అప్లియెన్సెస్ విభాగాల్లో సభ్యత్వం కూడా రెట్టిం పైంది.

ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ హెడ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఆదర్శ్ మీనన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ‘‘సాంకేతికతను ఉపయోగించడం ద్వారా భారతీయ కిరాణాలకు వాటి కార్యకలాపాలను సులభతరం చేయడం ద్వారా వాటికి ఉజ్వల భవితను అందించడం ప్రధాన లక్ష్యంగా ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ రూపుదిద్దుకుంది. కొనుగోళ్లు చేయడానికి ఇ-కామర్స్ ను ఉపయోగించడంలో సెల్ఫ్ – స్టార్టర్లుగా పుట్టుకొచ్చిన చిన్న కిరాణాలకు తోడ్పడమే మా ప్రయత్నాల లక్ష్యం. మా అధునాతన సాంకేతిక డిజిటల్ పరిష్కారాలు కిరాణాలకు స్థానికంగా ఎదురయ్యే రకరకాల ఇబ్బందులను పరిష్కరిస్తాయని మేం విశ్వసిస్తున్నాం. బి2బి వ్యవస్థలో ఈ నూతన శకానికి ఇది నాంది పలికింది. భారతదేశ సరఫరా చెయిన్ మరింత విశ్వసనీయమైందిగా, స్వయంసమృద్ధి దాయకమైందిగా చేసింది’’ అని అన్నారు.

29 బెస్ట్ ప్రైస్ క్యాష్ అండ్ క్యారీ స్టోర్స్ ను కలిగిఉన్న ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ నుంచి ఉత్పాదనలు కొనే చిన్న రిటైలర్లు నగదురహిత ‘డిజిటల్ పేమెంట్ ఆన్ డెలివరీ’ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. తమకు ఉత్పాదనలు అందిన తరువాత వారు చెల్లించాల్సి ఉంటుంది. గత నెలలో ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ ‘క్యాష్ ఆన్ డెలివరీ’ని కూడా ప్రవేశపెట్టింది. బెస్ట్ ప్రైస్ యాప్ ద్వారా ఆర్డర్ చేసే బెస్ట్ ప్రైస్ సభ్యులంతా ఈ చెల్లింపు విధానాన్ని ఉపయోగించుకోవచ్చు. తమ నిర్వహణ వ్యయాలు తగ్గించుకునేందుకు, ద్రవ్యలభ్యతను మెరుగు పరుచుకునేందుకు ఇది కిరాణాలకు తోడ్పడింది.

చిన్న రిటైలర్ల వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత కష్టకాలంలో, బ్యాంకులు, ఫిన్ టెక్ లెండ ర్స్ తో కలసి ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ తన సభ్యులకు తక్షణ స్వల్పకాలిక పూచీకత్తు రహిత క్రెడిట్ పరిష్కారాలను కూడా ప్రవేశపెట్టింది. దీని కింద కిరాణాలు ఎండ్ –టు- ఎండ్ డిజిటల్ ప్రాసెస్ కింద రూ. 10,000 నుంచి రూ.25 లక్షల దాకా 14 రోజులకు వడ్డీ రహిత క్రెడిట్ ను పొందవచ్చు.

ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ కస్టమర్లు క్యాష్ ఫ్లో నిర్వహణకు సులభ క్రెడిట్ సదుపాయం, విస్తృత శ్రేణి ఫ్లిప్ కార్ట్ అస్యూర్డ్ నాణ్యత ఉత్పాదనలు, సరళమైన, సౌకర్యవంతమైన ఆర్డర్ రిటర్న్ లు, నేరుగా దుకాణాలకు వే గంగా సరుకుల అందజేత లాంటి వాటిని సులభమైన ఆర్డర్ ట్రాకింగ్ సదుపాయం, ప్రతీ ఉత్పాదనపై మెరుగైన లాభం లాంటి వాటితో పొందవచ్చు.

ఫ్లిప్ కార్ట్ గ్రూప్ గురించి

ఫ్లిప్ కార్ట్ గ్రూప్ భారతదేశ అతిపెద్ద అగ్రగామి డిజిటల్ కామర్స్ సంస్థల్లో ఒకటి. దీని గ్రూప్ కంపెనీల్లో ఫ్లిప్ కార్ట్, మింత్రా, ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ ఉన్నాయి. 2007లో ప్రారంభమైన ఫ్లిప్ కార్ట్ లక్షలాది వినియోగ దారులు, విక్రేతలు, వ్యాపారులు, చిన్న కిరాణాలు భారతదేశ ఇ-కామర్స్ విప్లవంలో భాగమయ్యేలా చేసిం ది. ఇది 300 మిలియన్లకు పైగా కస్టమర్ బేస్ ను కలిగిఉంది. 80కి పైగా విభాగాల్లో 150 మిలియన్లకు పైగా ఉత్పాదనలను కలిగిఉంది. భారతదేశంలో ఇ-కామర్స్ ను ప్రజాస్వామీకరించేందుకు మేం చేస్తున్న ప్ర యత్నాలు, యాక్సెస్ కల్పించడం, అందుబాటులోకి తేవడం, కస్టమర్లకు ఆనందాన్ని అందించడం, ఈ వ్య వస్థలో లక్షలాది ఉద్యోగాలను సృష్టించడం, ఎంట్రప్రెన్యూయర్లకు, ఎంఎస్ఎంఈలకు సాధికారికత కల్పించ డం లాంటివన్నీ కూడా పరిశ్రమలోనే మొదటిసారి అని చెప్పదగ్గ వినూత్నతలను ప్రవేశపెట్టడంలో మాకు తోడ్పడ్డాయి. మా కొత్త డిజిటల్ మార్కెట్ అయిన ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ ఇటీవల ప్రారంభించడం అనేది భారతదేశంలో కిరాణాలు, ఎంఎస్ఎంఇల వృద్ధిని వేగవంతం చేయాలనే మా నిబద్ధతకు నిదర్శనం. ఫ్లిప్ కార్ట్ క్యాష్ ఆన్ డెలివరీ, నో కాస్ట్ ఇఎంఐ మరియు ఈజీ రిటర్న్స్ వంటి మార్గదర్శక సేవలకు ప్రసిద్ది చెం దింది - కస్టమర్-సెంట్రిక్ ఆవిష్కరణలు ఆన్‌లైన్ షాపింగ్‌ను మరింత అందుకునేలా చేయగలవు, అవి మి లియన్ల మంది భారతీయులకు సరసమైనవిగా ఉన్నాయి. ఆన్‌లైన్ ఫ్యాషన్ మార్కెట్లో ప్రముఖ స్థానాన్ని కలిగి ఉన్న మింత్రా, ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్‌తో కలిసి, ఫ్లిప్‌కార్ట్ గ్రూప్.... టెక్నాలజీ ద్వారా భారతదేశంలో వాణిజ్య పరివర్తనను కొనసాగిస్తుంది.

For more information, please write to media@flipkart.com